# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరి శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 33
15-8-1986
శుక్రవారం
12 పేజీలు రూపాయి


## ఉత్తరాదిన అతివృష్టి- నెల్లూరుజిల్లాలో నాస్తి!

వాయుగుండం ఏర్పడితేకాని ఇటీవలి కాలంలో వర్షం వుండడంలేదు. వాయుగుండాలు ఏర్పడి ఉత్తరాంధ్ర అతివృష్టితో వెల్లువలలో మునిగి తేలుతున్నదిగాని, నెల్లూరుజిల్లాలో పొడిచినకులు, పోడుగాలి తప్ప సస్యానుకూలమైన వర్షం ఈనాటికిలేదు. కళింగపట్నం వాయుగుండంవల్ల ఆకాశం మేఘావృతమై నాలుగురోజులు ఎండమొహం కనపడకుండడంతప్పవానలేదు. మబ్బులు తేమ్తున్నాయి, అప్పుడే వర్షం క్రుమ్మరిస్తుందన్నంతగా దదబుతలు చేస్తున్నాయి, పెద్దగాలి ఒకటివచ్చి ఆ మబ్బులను తరిమివేస్తున్నది. మళ్ళి రెండురోజులనుండి ఎండ కాస్తున్నది.

ఈరోజు (15 తేది) మఖకార్తె ప్రవేశం. పూర్వం అయితే మఖకార్తె ముగిసేటప్పటికి మొలగొలుకు నాట్లు పూర్తి అయ్యేవి. ఇటీవల సంవత్సరాలలో ఆ ఆశే లేకుండాపోయింది. వర్షం

### ఆందోళనకరంగా వున్న పరిస్థితి

కాని, ఏటికి (పెన్నకు) నీళ్ళుకాని కార్తెలను బట్టి, నెలలనుబట్టి రావడంలేదు, మతిచెడిన మనిషి ప్రవర్తనవలె తయారైంది వాతావరణం ఒడిదుడుకులు. నెల్లూరు రైతాంగాన్ని ఇటు ప్రకృతి దెబ్బతీస్తున్నది; అటు ధరలు, మార్కెట్లు, ఖర్చులూ దెబ్బతీస్తున్నవి. ప్రతి సంవత్సరం ఈ గోతదెబ్బ చెంపదెబ్బలతో నెల్లూరురైతు నేలకరచుకొనిపోతున్నాడు.

1981 లో కాలం సక్రమంగా వచ్చింది. "జులై ఆఖరులో ఏట్లో ప్రారంభమైన ప్రవాహం ఈనాటి వరకు (25-9-81) ఎడతెరిపి లేకుండా పారుతూనే వుంది; మఖకార్తె పెట్టినరోజు (17-8-81) ప్రారంభమైన వర్షం ఈనాటివరకు విడవకుండా కురుస్తూనే వుంది. ఇంత అనుకూలమైన కాలం ఎరుగము" 25-9-81 జమీన్‌రైతులో వ్రాసిన మాటలివి.

1982 వచ్చేసరికి - "ఉత్తరకార్తె

—కొరవ 7 వ పేజీలో

## గవర్నరు పర్యటనలు- ముఖ్యమంత్రి కినుక!

గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్ జోషి మీద ముఖ్యమంత్రి రామారావులో ఈర్ష్యాసూయాబీజాలు పడ్డాయా? బీజంపడడంకాదు; అది వారిద్దరిమధ్య వ్యతిరేకతగా మొలకెత్తి వనలు తొడుగుతున్నట్లు మద్రాసునుండి వెలువడే ఆంగ్ల దినపత్రిక 'న్యూస్ టుడే' ప్రకటించిన ఒక హైదరాబాదు కథనంవల్ల తెలుస్తున్నది.



నివాసం రాజభవన్‌లో కాదు- ఎప్పుడూ ప్రజల మధ్యనే!

ముఖ్యమంత్రి రామారావుగారికి అసలు గవర్నరు పదవి అంటేనే గిట్టదు; అవి రద్దుకావాలనేవాళ్ళలో ఆయన మొదటివాడు. గవర్నరు పదవులమీద ద్వేషం ఆయనకు నిర్హేతుకంగా ఏర్పడలేదు; గవర్నరు రాంలాల్ తనను పదచ్యుతుణ్ణి చేశాడనేది అతని ఆక్రోశం. కేంద్ర నాయకుల ఆదేశాలను అమలు జరపడంలో గవర్నరు కేవలం నిమిత్తమాత్రుడని; ఏదైనాజరిగితే అది వారికి వ్యక్తిగతంగా అపాదించి వారిమీదద్వేషం పూనడం పొరపాటని విజ్ఞులైనవారు తెలిసికొంటారు. బలమైన కేంద్ర నాయకత్వాన్ని ఏమీచేయలేని నిస్సహాయులు

—కొరవ 7వ పేజీలో




రసజ్ఞసింహపురీయులకు స్వాగతద్వారం తెరుస్తున్నాం
రుచులలో సర్వజ్ఞతను సవినయంగా సమర్పిస్తాం!

17-8-1986 తేది ఆదివారం శుభ ప్రారంభం

ప్రారంభకులు:

శ్రీ ఆనం వివేకానందరెడ్డి
(నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ మాజీ వైస్ ఛేర్మన్)

హోటల్ స్వాగత్ రెస్టారెంట్ (ఎ.సి.)

( వెజిటేరియన్ అండ్ నాన్ వెజిటేరియన్ )

(జి. వి. ఎస్. ఆర్ కాంప్లెక్స్)

జవహర్‌లాల్ నెహ్రూ రోడ్డు - మద్రాసు బస్టాండుదగ్గర - నెల్లూరు

# దేశం నాయకుల కన్నెర్రకు కావలి హెడ్మాష్టరు బదలీ?

కావలి జిల్లా పరిషత్ బాలుర హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ సి. వి. ఎస్. శర్మను ఆకస్మికంగా, హఠాత్తుగా అనుమసముద్రంపేటకు బదలీ చేశారు. ఒక హైస్కూలు హెడ్మాష్టరు బదలీ సాధారణంగా వార్త కానేరదు. దానికి రాజకీయాలు ముడిపడితేనే వార్తగా మారుతుంది. ఈ బదలీ ఈ రెండో కోవకు చెందింది.

శర్మ కావలికివచ్చి రెండేళ్ళుకూడా కాలేదట. ఆయన కొత్వేటప్పటికి హైస్కూలు బండెలదొడ్డికంటే హీనంగా వుండిందట. వచ్చీరాగానే అయ్యవార్ల నుంచి పిల్లకాయలదాకా అందర్నీదారిలో పెట్టారట. ఫలితంగా మొన్న 10 తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం 43 శాతానికి పెరిగింది. మామూలుగా ఎప్పుడూ 25 శాతానికి మించేదికాదట. మంచి టీచరు కూడా కావడంతో పిల్లల అభిమానంకూడా సంపాదించాడట.

ఇన్ని మంచి అర్హతలున్నా, దేశం నాయకులకు దండం పెట్టలేదన్న ఒకే ఒక్క అనర్హత ఆయన్నిప్పుడు బదలీకి గురిచేసిందంటారు. స్వతంత్ర వ్యక్తిత్వంతోపాటు— విశ్వోదయ బాలుర హైస్కూలు విద్యార్థులు 10 తరగతి పరీక్షలకిది సెంటరట; వాటిలో మన హెడ్మాష్టరు విద్యార్థుల ఆటలు సాగనివ్వకపోవడం పెక్కుమందికి కన్నెర్ర అయిందట. మామూలుగా భిన్నంగా వచ్చిన తంతో స్కూలు ఉత్తీర్ణతాశాతంకూడాతగ్గి దాని నిర్వాహకులకు కినుక కలిగిందట.

ఈ కోపాలు తాపాలు అన్నీకలిసి హెడ్మాష్టరును ఎ ఎస్ పేటకు విసిరి కొట్టినట్లున్నాయి. అయితే బదలీ ఉత్తర్వుకు నిరసనగా పెక్కు ఉపాధ్యాయ సంఘాలు తల్లిదండ్రులు అధికారులకు తంతిఫిర్యాదులు పంపారట. తెలుగుదేశం బలం ముందు ఆ తంతులెంత— గాలికెగిరిపోయినట్లున్నాయి.

అయ్యా నాయకమ్మన్యులారా— పిచ్చుకలమీద బ్రహ్మాస్త్రాలు సంధించడమేమిటండీ? చౌకబారు రాజకీయాలతో బంగారంలాంటి స్కూలును పాడుచేయకండి!

### జిల్లావార్తలు

### ఆత్మకూరు బంద్

7 తేది ఆంధ్రా బంద్ సందర్భంగా ఆత్మకూరులోనూ ప్రశాంతంగా బంద్ జరిగింది. స్కూళ్ళు, కాలేజీ, అంగళ్లు, సినిమాహాళ్ళు, ఆఫీసులు మూసివేశారు బస్సులు, రిక్షాలు కూడ తిరగలేదు, బంద్‌లో విద్యార్థులందరు పాల్గొన్నారు.

### పనిచేయని ఫోన్లు— కావలి పౌరుల పాట్లు

కావలిడివిజన్‌లో టెలిఫోన్ వినియోగదార్ల ఇక్కట్లు ఇన్నన్నని చెప్పడం కష్ట

—కొరవ 11 వ పేజీలో


ఫోన్ : 5569

## శ్రీ సర్వోదయ ఐ.టి.ఐ.

భారత ప్రభుత్వముచే శాశ్వతముగా గుర్తింపుపొందినది

హెడ్ ఆఫీసు: బారకాసు - నెల్లూరు

- డ్రాఫ్ట్స్‌మన్ సివిల్, మెకానికల్, ఫిట్టర్, మోటారు మెకానిక్ మరియు ఎలక్ట్రిషియన్ కోర్సులు కలవు.
- ప్రభుత్వంవారు అప్లికేషన్లు దాఖలు చేయుటకు ఆఖరుతేది 18-8-86 నిర్ణయించినారు.
- గత ఆరు సంవత్సరాలుగా మంచి క్రమశిక్షణ, ప్రతి సంవత్సరము ఎక్కువ మంది ప్యాసు అగుటకు ప్రత్యేక ట్రయినింగు ఇచ్చుచున్న ఏకైక సంస్థ.
- జిల్లాలో స్వంత బిల్డింగు, అన్ని మిషనరీలు, అనుభవముగల టీచర్లు కలిగిన సంస్థ.
- ప్యాసు అయిన విద్యార్థులకు వెంటనే ఉద్యోగాలు వచ్చుటకు పూర్తి సహాయ సహకారములు అందించుచున్న రాష్ట్రంలో మొట్టమొదటి సంస్థ.
- వయస్సు, అర్హతలు, ఫీజు మొదలగు వివరములకు వెంటనే సంప్రదించండి.

-: మా బ్రాంచీలు :-

కర్నూలు: లాయర్ శ్రీ శంకరయ్య రైసు మిల్లు, వడ్డూను నగర్.

ప్రొద్దుటూరు: మాజీ M L.A. శ్రీ పెద్ద శివారెడ్డి కాటన్ మిల్లు, R.T.C. బస్టాండు ఎదురుగా.

అనంతపూర్: పా: గ్రామికవేత్త శ్రీ గాగడి రామప్ప ఆయిలు మిల్లు

మద్రాస్-33: నెం. 38 7వ అవెన్యూ, అశోక్ నగర్.

-రొంపేరియన్ పొమ్మెన సుబ్రమణ్యం.
ప్రెసిడెంట్.


# చిక్కీల తయారీలో చేతులతడి- కాగితాలపై ఒక అంగన్‌వాడీ?

సాధారణంగా సాంఘిక సంక్షేమశాఖ అవినీతికి ఆయువుపట్టు: అన్నిట్లో సమానత్వం కావాలనే మహిళలు, ఇందులో మాత్రం ఎందుకు తీసిపోవాలనుకున్నారేమో, నె. జి. మహిళా సంక్షేమశాఖమీద అంతులేని అవినీతిపదంతులు.

మామూలుగా ఇటువంటి చిన్నచిన్న శాఖలు జనం కళ్ళలో పడవు: రాజకీయ వాదులకుకూడా పెద్దగా పరిచయాలుండవు. ఉన్నతాధికారులూ పట్టించుకోరు. అందువల్ల వీటిలో ఏమిజరిగినా అడిగేవారుండరు. ఏమిజరుగుతున్నదో తెలుసుకునేవారుండరు. అటువంటి అప్రధానశాఖ, ఇప్పుడు అందరి దృష్టినీ ఆకర్షిస్తూంది.

ఎలిమెంటరీస్కూలు పిల్లలకు పౌష్టికాహారం సరఫరాచేసే బాధ్యత వీరికి అప్పగించారట. ఈ పంపిణీలో పెద్దఎత్తున గోల్మాల్ జరిగిందని అలజడిగా వుంది. సంవత్సరానికి సరిపడా చిక్కీలనబడే ఈ ఆహారం తయారీని ఒక్కసారే తయారుచేయించారట. ఆ పని భోక్తలకు భక్తులకు సమానంగా సేవలందించే ఒకరికి నెల్లూరులోనే కాంట్రాక్టుగా ఇచ్చారట. దానివిలువ 12 లక్షలట. ఈ కేటాయింపులో పెద్దమొత్తాలే చేతులు మారాయని వినికిడి గ్రుడ్డిలోమెల్ల ఏమిటంటే— ఈ చిక్కీలురుచికరంగావుండటం!

### మహిళాసంక్షేమమా? వ్యక్తుల ఆదాయమా?

అంగన్‌వాడీల నిర్వహణ మరొక బృహత్తర అవినీతి అధ్యాయం. జిల్లాలోని సగంపైగా అంగన్‌వాడీలు కాగితాలపైన నడుస్తున్నాయంటున్నారు. జిల్లాలో ప్రస్తుతం 4 ఐ.సి.డి.సి. పథకాలక్రింద, 400 కు పైగా అంగన్‌వాడీలున్నాయట. వీటన్నింటినీ గ్రామీణ ప్రాంతాలలోనే నెలకొల్పారు. నగరాలకు కూడా ఒక పథకం మంజూరుకు ప్రతిపాదనలు పంపిస్తున్నారట.

ఈ 400 అంగన్‌వాడీల్లో ఎన్ని నిజంగా పని చేస్తున్నాయో, ఎన్ని పేరుకు మాత్రం పనిచేస్తున్నాయో ఎవరైనా పరిశోధించగలిగితే, ఆసక్తిదాయకమైన విషయాలు వెల్లడి కాగలవని చెప్తున్నారు. ఎంతవరకు నిజమోగాని, బాలాజీనగర్‌లో కూడా ఒక అంగన్‌వాడీ నడుస్తున్నట్లు రికార్డులో వుందని, దానికి సంబంధించిన సిబ్బంది ఆఫీసుపనికి ఉపయోగపడుతున్నారని ఒక ధృవపడని వార్త. ఇంటిబాడుగకూడా చెల్లిస్తున్నారట దీనికి! లోతుగా దర్యాప్తుచేస్తే,

—కొరవ 8 వ పేజీలో


స్థాపితం : 1965. ఫోన్ : 4345

## ఆహ్వానము

15-8-86 తేది సాయంత్రం 5 గంటలకు నెల్లూరు టౌనుహాలు ఎదురుగా మాయొక్క A-క్లాసు లేటెస్ట్ రకముల విశాలమైన హెచ్. యం. టి. నూతన షో రూము

హెచ్. యం. టి. జనరల్ మార్కెటింగ్ మేనేజరు

**శ్రీ యం. జగన్నాథ్‌గారిచే**

ప్రారంభింపబడుచున్నది.

**శ్రీ ఆర్. ఆర్. గిరీష్‌కుమార్** ఐ. పి. యస్,

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, నెల్లూరు,

అధ్యక్షత వహించెదరు.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి
యం. యల్. ఏ.

శ్రీ టి. రమేష్‌రెడ్డి
రాష్ట్ర యువశక్తి, ఛైర్మన్.

శ్రీ హాజీ మహమ్మద్ హైదర్
లంగర్ సిగార్స్ కంపెనీ.

శ్రీ అకుల సుబ్రహ్మణ్యం
"సింహపురి" సంపాదకులు.

గారలు ముఖ్య అతిథులుగా పాల్గొందురు. ప్రారంభోత్సవ కార్యక్రమమునకు విచ్చేసి జయప్రదంచేయ ప్రార్థన.



ప్రొ. ఎస్. కె. ఇస్మాయిల్,

## మదీనా వాచ్ కంపెనీ

అథరైజ్డు ఏకైక ఏజన్సీ

hmt సేల్స్ మరియు సర్వీస్

నెల్లూరు - 524 001

# జిల్లావార్తలు

(5 వపేజీ తరువాయి)

ఉంటారు. పొగాకులో ఎక్కడా సగం ఫోను పనిచేయవు బయట పత్తి టూళ్ళలోని ఫోన్లు అసలే పనిచేయవు. మొన్నామధ్య ఐదురోజులు పి.సి.ఓ. నుంచి కావలి టెలిఫోన్ ఎక్స్ఛేంజికి ఫోను చేయడానికి ఒకటిన్నరగంటలు ప్రయత్నించారట, కొందరు రైతులు. కాని లైను కలవలేదట. పాపమా రోగికి ఊళ్లోగా ప్రమాదవశాత్తు చిక్కితే, నానాఇబ్బందులు పడ్డారట.

పత్తిటూళ్ళకువేసే టెలిఫోను లైను ఖర్చుతో కూడుకున్నదేకాదు. అంతంత ఖర్చుపెట్టి అవి పనిచేయకపోతే, అధికారులకెట్లా మనసొప్పుతుందో మరి!

## పెరుమాళ్ళపాడు కాలనీ

దేవర్త మండలంలోని పెరుమాళ్ళపాడులో సంవత్సరంనుండి హరిజనులకు, అరుంధతీయులకు నిర్మిస్తున్న కాలనీ ఇప్పటికీ పూర్తికాలేదట. పూర్తి అయిన ఇళ్ళుకూడా నివాసయోగ్యంగా లేవట. ప్రతిఇంటికి 35 సిమెంటు బస్తాలు వాడవలసివుంటే, 28 నుండి 32 బస్తాల వరకే వాడుతున్నారట. ఇళ్ళ నిర్మాణం మొదలైనప్పటినుండి అధికారులెవరూ పర్యవేక్షణకి రావటంలేదట. ఇది అలుసుగా తీసుకొని, మేస్త్రీలు, ఇటుకలు, సిమెంటు, కొయ్యలు రైతులకు అమ్ముతున్నారట పూర్తిఅయిన ఇళ్లలో కొన్ని చిన్నవర్షానికే కురుస్తున్నాయట. కొన్ని ఇళ్ళగోడలు పగుళ్ళిస్తున్నాయట. కలెక్టరు జరిగిన లోపాలను పరిశీలించి తమకు న్యాయంచేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## కుడితిపాళెం రైతుల లబోదిబో

ఇందుకూరుపేట మండలంలోని కుడితిపాళెం పొలాలకు నీటివసతి లేకుండాపోతుందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. పెన్నకు నీళ్ళువచ్చినా కోడూరుపాడు కాల్వలో సర్కారుపేపరు మిల్లుదగ్గర ఇసుకమేటవేసి పూడిపోయి వున్నదట నీళ్ళువచ్చేందుకు అవకాశమే లేదట. అందువల్ల కొత్త కాలువనుంచి కుడితిపాళెం వరకు వర్కుజరిపి, నీటిపారుదల కాలువను రిపేరుచేసి రైతులు సకాలంలో నాట్లువేసుకొనేందుకు తోడ్పడవలసినదిగా అధికారులను కోరుతున్నారు.

## పెంచలకోనకు బస్సులకొరత

నెల్లూరుజిల్లాలో ప్రసిద్ధిచెందిన పుణ్యక్షేత్రం పెంచలకోనలో యాత్రికులకు సరియైన వసతులు లేవు. ఆఖరకు బస్సు సౌకర్యాలుకూడ అంతంతమాత్రమే. శనివారం ఒక్కరోజు బస్సులు దేవస్థానం దాకా నడుపుతున్నారు మిగతారోజుల్లో ఒక్కబస్సుకూడా ఆ దాయులకే రావటం లేదు. యాత్రికులకు ఇది చాల అసౌకర్యంగా వుంది నెల్లూరునుంచి పెంచలకోనకు నాలుగైదు బస్సులున్నవి. వాటిల్లో ఎక్కితే పెంచలకోనకు 6 కి. మీ. ఇవతలవున్న గోనుపల్లివద్ద దించేస్తారు. అక్కడినుండి స్త్రీలు, పిల్లలు, వృద్ధులు 6 కి. మీ. నడచిపోవాలంటే ఎన్నో బాధలు పడవలసివస్తూంది, ఆర్. టి. సి. వారు ప్రయాణీకుల ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని బస్సులు దేవస్థానం వరకు వచ్చేలా చేస్తే బాగుంటుంది.

## అల్లీపురం స్కూటర్ ప్రమాదంలో చావు

నెల్లూరు-కోడూరురోడ్డు పాళెం రెడ్డివారి తోట సమీపంలో 10 తేది రాత్రి జరిగిన ఒక స్కూటర్ ప్రమాదంలో, గోగినేని వెంకటేశ్వర్లునాయుడు(45)అనే కోళ్లవ్యాపారి దుర్మరణం పాలైనారు. వెంకటేశ్వర్లునాయుడు రాత్రి పొద్దుపోయినతర్వాత గుడిపల్లిపాడుకు పోతుండినాడట. చీకట్లో ముందున్న రెండెద్దులబండి కనపడక, నేరుగాపోయి గ్రుద్దేశాడట. బండి కరం గుండెకుతగిలి క్రిందపడిపోయాడట. వెంటనే ఆస్పత్రికి తరలించారు. కాని, ఫలితం లేకపోయింది.

రాత్రిపూట స్కూటర్ ప్రయాణం మృత్యుదేవతతో చెలగాటమైపోతూంది. వళ్ళు దగ్గరపెట్టుకొని నడపటం మంచిది.

## సౌత్ మోపూరు హైస్కూలు

సౌత్ మోపూరు వాటర్ శ్రీ కె. వ హైస్కూలు భవనం విద్యుద్దీకరణకు నెల్లూరు ఉపవిద్యాశాఖాధికారి శ్రీ మహ్మద్ రఫీయుద్దీన్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. 10 తరగతి పరీక్షలో అత్యధిక మార్కులు పొందిన కుమారి జె. రాజేశ్వరికి 'లలితా మెమోరియల్ అవార్డు'ను ఆయన అందజేశారు. దానితో పాటు ప్రతి తరగతిలోనూ అధిక మార్కులు సంపాదించిన విద్యార్థులకు నగదు బహుమతు లిచ్చారు.

## గూడూరు హత్యాయత్నం- నలుగురికి జైలుశిక్ష

గూడూరులోని రామాలయం వెనక్క వీధిలో నివసిస్తుండిన బత్తల సుబ్రహ్మణ్యం అనేవ్యక్తిపై హత్యప్రయత్నం జరిపారన్న నేరాన్ని గూడూరు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీ బాలవ సుబ్రహ్మణ్య విచారించి, ముద్దాయిలు నలుగురికీ ఏడేసి సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు.

83 జనవరి 5 వ తేది రాత్రి, నెల్లూరుకు చెందిన ఈ నలుగురు ముద్దాయిలు సుబ్రహ్మణ్యాన్ని కత్తులు గొడ్డళ్ళ తో కొట్టారని ప్రాసిక్యూషన్ కథనం. ముద్దాయిలలో ఒకరి సోదరికి మామ ఇతను. చనిపోయేవయస్సులోవున్న అనిర్వాగ్యకారిని పెళ్ళయిన కొద్దికాలానికే వరకట్నం కోసం హింసించి, కరము నికృష్టమైన మరణం పాలబడేట్టు చేశాకని సుబ్రహ్మణ్యంపైన, అతని సుపుత్రుడిపైన ఆరోపణవుంది. ఆ కడుపుమంటతో, చెల్లికి జరిగిన దారుణ అన్యాయం కళ్ళారాసిన ఆవేశంలో ముద్దాయిలు ఈ ప్రతీకార చర్యకు పాల్పడినారని చెప్పవచ్చు.

ముద్దాయిల పేర్లివి- వల్లం భుజంగేంద్రుడు, కల్లూరి జయ, వల్లం నాగేశ్వరరావు, వల్లం నాగేంద్ర.

---

కావలి సబ్ జడ్జి కోర్టులో
స్యూటు 258/1985

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు
బోగోలు —వాది


2. వీరాల రమణయ్య 3. దాసరి రమణయ్య నాగులవరం —ప్రతివాదులు

ఈ నంబరులో వాది ప్రతివాదులపైన దావావేసినందున 2, 3 ప్రతివాదులకు నోటీసు నిమిత్తం తే 25-8-86 కి వాయిదా వేయబడినది గాన ఆ దినం పగలు 11 గం||కు 2, 3 ప్రతివాదులు హాజరయి తమకుగల ఆక్షేపణలను కోర్టులో తెలుపుకొనవలసినది లేనియెడల ఏకపక్షంగా తీర్మానించబడును.

—కె. దశరధరామయ్య వారి అడ్వకేటు


Rush !

Booking for the bajaj Rear Engine Autoriksha closes on 30th August at



Prami Auto,
G.N.T. Road,
Vedayapalem,
NELLORE-524004

1. Booking of the above autoriksha, which opened on 16th August, 1986, closes on 30th August 1986
2. Application forms will be available with the above dealer against cash payment of Rs. 5/- each.
3. All applications received between 16.8.1986 and 30.8.1986 (both days inclusive) will be treated as having been received on the same date.
4. Priority numbers will be decided on a computer using Pseudo Random Number Generation Technique, or manually, depending on the number of applications.
5. Priority numbers will be on a dealerwise basis
6. For the terms and conditions please read the application form carefully.

bajaj auto ltd.
Value for money, for years



ఇంగ్లీషుబోధనకు పేరుగాంచిన విద్యాసంస్థ

శ్రీ రాజు ట్యుటోరియల్స్

పెద్దబజారు :-: నెల్లూరు.

**NEW SYLLABUS**

Jr. Inter English I Batch From : 25 Aug.
Sr. Inter English II Batch From ; 23 Aug.

Give your name today itself
Sure Success
Batch consists only-30

K. P. RAJU
Principal &
Correspondent



**Business for Sale**

అరవింద ఎంటర్ ప్రైజెస్
14/7, హాస్పిటల్ రోడ్డు, గూడూరు

★

జెరాక్స్, అమ్మోనియా ప్రింటింగ్
సైక్లో స్టయిలింగ్ మరియు జాబ్ టైపింగ్
కావలసినవారు వెంటనే
సంప్రతించవలెను.

స్క్రీన్ ప్రింటింగ్ అమ్మబడదు.


సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు నెల్లూరు శ్రీరామమూర్తి. జమీన్‌రైతు ప్రెస్. 17/170, ఆచారివారి వీధి. నెల్లూరు-524001